## అర్బన్ తహసీల్దార్ కార్యాలయం నుంచి ఇసుక మాయం..?
### వేలం వేయలేదన్న తహసీల్దార్

**సిద్దిపేట రూరల్, జూన్ 14, (ప్రభాతవార్త) :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో ఇసుక డంప్‌లోంచి ఇసుక మాయమైన సంఘటన గురువారం రాత్రి వెలుగు చూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట అర్బన్ తహశీల్దార్ అధికారులు అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను పట్టుకొని ఇసుకను తహశీల్దార్ కార్యాలయంలో డంప్ చేశారు. ఈ క్రమంలో డంప్ చేసిన ఇసుక నుంచి దాదాపుగా సగం వరకు ఇసుక మాయమవడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. తహశీల్దార్ కార్యాలయం నుంచి ఇసుక మాయమవడంపై కార్యాలయం సిబ్బందిలో ముక్కున వేలుసుకున్నారు. ఇది ఇలా ఉండగా ఇసుక మాయమైన సంఘటనపై అర్బన్ తహశీల్దార్‌ను వివరణ కోరగా కార్యాలయం ఇసుక వేలం వేయలేదన్నారు. ఇసుక మాయంపై సమాచారం తెలియదన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## గోవుల అక్రమ రవాణా, గోవధను అరికట్టాలి

**హత్నూర జూన్ 14,(ప్రభాతవార్త):** గోవుల అక్రమరవాణా, గోవధను అరికట్టాలని కోరుతూ హత్నూర మండలశాఖ బిజెవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఐ సుభాష్‌కు వినతిపత్రంను అందజేశారు. బక్రీద్‌పండుగ సందర్భంగా, గోవులను వధించే అవకాశంఉందని,పోలీసు యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చినవారిలో మండల బిజెపి అధ్యక్షులు నాగప్రభుగౌడ్,యువమోర్చానాయకులు శ్రీకాంత్, పాండు,బిజెపి నాయకులుప్రశాంత్,సుధాకర్ శేఖర్ వెంకట్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐకి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు



మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు అందుకుంటున్న చంద్రశేఖర్ ఆచార్య

## అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న: మంత్రి పొన్నం ప్రభాకర్

**నారాయణఖేడ్, జూన్ 14 ప్రభాతవార్త:** అన్ని దానాల కన్నా రక్త దానమిన్న అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం రాజ్‌భవన్ సంస్కృతి కమ్యూనిటీ హాల్లో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చంద్రశేఖర్ ఆచార్యకు రాష్ట్ర స్థాయి ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ సురేష్‌శెట్కార్ చేతులమీదుగా అవార్డును అందజేశారు.నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన నిరంతర సామాజిక సేవకులు, చంద్రశేఖర్ ఆచార్య ఇప్పటివరకు 52 సార్లు రక్తదానంతోపాటు కరోనా వ్యాధితో బాధపడుతున్నవారికి సకాలంలో స్పందించి ప్లాస్మాను అందజేయడం అభినందనీయమన్నారు.తెలంగాణ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు చంద్రశేఖర్ ఆచార్యను సభకు పరిచయం చేస్తూ 25 సంవత్సరాలుగా 52 సార్లు రక్తదానం చేయడం వల్ల అనేక మంది రోగులకు ప్రాణదానం కలిగించడన్నారు. వదుల సంఖ్యలో రక్తదాన శిబిరాలు నిర్వహించి వేలాది మందికి రక్తదానం చేయించారని అదేవిధంగా మోహన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవయవ దానం చేస్తూ అంగీకార పత్రాన్ని అందజేయడంతో పాటు వివిధ పాఠశాలల్లో అవయవ దానం గురించి అవగాహన సదస్సులు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కె.సత్యనారాయణ, వైద్యశాఖ ముఖ్యకార్యదర్శి ఆర్.వి.కర్ణన్, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అజయ్ మిశ్రా, రెడ్ క్రాస్ సొసైటీ సంగారెడ్డి జిల్లా చైర్మన్ వనజరెడ్డి, కార్యదర్శి వందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానం
### -సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి, జూన్ 14, (ప్రభాతవార్త):** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (బిఎఎస్) స్కీం కింద హాస్టల్ వసతి, బోధన సదుపాయం కల్పించ ప్రయివేటు పాఠశాలల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. ప్రభుత్వంచే గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలలను ఎంపిక చేసి గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న ప్రయివేటు పాఠశాలల ప్రిన్సిపాల్స్, యాజమాన్యులు తమ పాఠశాల గుర్తింపు పత్రాలు పూర్తి వివరాలతో ఈ నెల 15వ తారీఖు లోపు జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయం నందు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ క్రాంతి సూచించారు.

## పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : జిల్లా ఎస్పీ బాలస్వామి

**సంగారెడ్డి బ్యూరో, జూన్14 ప్రభాతవార్త:** పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ బాలస్వామి అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ పండుగలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. మతవిద్వేషాఆలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరభావంతో పండుగలను జరుపుకోవాలని సూచించారు. మతవిద్వేషాలకు సంబంధించి ఎక్కడైనా గొడవలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తిచేశారు. అక్రమ పశువుల రవాణా నివారణకు జిల్లాలో 3 చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేశామని, పశువుల రవాణా చేసే వ్యక్తులు పశువుల ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించిన అన్ని రకాల నియమ నిబంధనలను పాటించాలని, బక్రీద్‌పండుగ సందర్భంగా ఆవులు, లేగదూడల రవాణా చేయవద్దని, రవాణా చేసే పశువులకకు ఫిట్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, జంతువులను రవాణా చేసే వ్యాపారులు పరిమితిని మించి జంతువులను ఒకే వాహనంలో తరలించవద్దని, జంతువుకు జంతువుకు దూరం పాటించాలని, పోలీస్ సిబ్బంది ఎక్కడా నిర్లక్ష్యం చేయకుండా అన్ని వాహనాలు తనిఖీలు చేయాలని అన్నారు.

## ఎన్‌క్వాస్‌కు ఎంపికైన పాడిచన్‌పల్లి పిహెచ్‌సి
### -ఆసుపత్రిని పరిశీలించిన డిఎం అండ్ హెచ్‌ఓ



పొడిచన్‌పల్లి పిహెచ్‌సిని పరిశీలిస్తున్న జిల్లా వైద్య అధికారి

**పాపన్నపేట, జూన్ 14, ప్రభాతవార్త:** మండలంలోని పొడిచన్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎనక్వాస్‌కు ఎంపికైనట్లు జిల్లా వైద్య అధికారి శ్రీరాం తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్య అధికారి శ్రీరాం డాక్టర్ నవీన్‌తో పిహెచ్‌సిని పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీరామ మాట్లాడుతూ ఎన్‌క్వాస్ కింద ఆసుపత్రి ఎంపిక కావడం అభినందనీయమని, ఈ పథకంలో ఎంపికైన అసుపత్రుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు అవుతాయన్నారు. ఈ నెల 20వ తారీఖు నిర్వహించే నట్టల నివారణ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఆసుపత్రిలోని రికార్డులను శ్రీరాం పరిశీలించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి డాక్టర్ దీక్ష, శ్రీనివాస్ రెడ్డి, ఇందిర, పల్లవి, భద్రప్ప, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చిన్నశంకరంపేట, జూన్ 14,ప్రభాతవార్త:** నేడు(శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండల పరిధి శాలిపేటలోఉన్న 33/11 కేవి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శాలిపేట, చెన్నాయిపల్లి, ఖాజాపూర్ గ్రామాలకు విద్యుత్‌సరఫరా నిలిచిపోనుందని తెలిపారు. రైతులు,వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# ధరణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ
### సిసిఎల్‌ఎ కమిషనర్ నవీన్ మిట్టల్

**సంగారెడ్డి బ్యూరో, జూన్14 ప్రభాతవార్త:** ప్రత్యేక కార్యాచరణ ద్వారా పెండింగ్ ధరణి సమస్యలను పరిష్కరించాలని సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్‌మిట్టల్ హైదారాబాద్ సీసీఎల్‌ఏ కార్యాలయం నుంచి రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, మెదక్, సిద్ధిపేట జిల్లాల కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్‌మిట్టల్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకంటే ముందు మార్చి 1 నుంచి 15వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, తహసీల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్‌స్థాయిలలో పెండింగ్ లోఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన తరువాత పరిష్కరించాలన్నారు. మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బంది కేటాయించాలని ఆయన సూచించారు. ధరణి వెబ్‌సైట్ సంబంధించి జీఎల్‌ఎంటీఎం 33 దరఖాస్తుల్లో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తహశీల్దార్ స్థాయిలో మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి మరికొన్ని సమస్యలు కలెక్టర్‌స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు ప్రతి మంగళవారం శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సీసీఎల్‌ఏ కమిషనర్ పేర్కొన్నారు. ప్రతి మండలంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో సిద్దిపేట జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళికబద్ధంగా పరిష్కరించాలని, సీసీఎల్‌ఏ కమీషనర్ సూచనల ప్రకారం వీలైనంత త్వరగా పెండెన్సీ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన తరువాత పరిష్కరించాలని అన్నారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలన్నారు. ప్రతి మండలంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని తహ శీల్దార్లు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ ఆర్డీవో రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, ఏవో యూనస్, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఇతర అధికారులు



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్

## రైతన్నలకు రైతుబంధా..? రైతు భరోసానా..?
### -ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్

**కొల్చారం, జూన్ 14 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని, అందులో భాగంగా ప్రకటించిన రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తుందా, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని అమలు చేస్తుందా అనే అంశం రైతుల్లో చర్చనీయాశంగా మారిందని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సంగాయిపేటలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలం వచ్చినా రైతులకు పంట పెట్టుబడి సాయం గురించి ప్రభుత్వం నోరు మెదపడం లేదన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టిందని, అనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాగా మార్చిందని, ఎకరానికి ఏటా 15 వేల రూపాయల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. రైతు భరోసా విషయంలో స్పష్టత లేకపోవడంతో ఈసారి రైతు బంధు ఇంకా రావడం లేదంటూ రైతుల ప్రవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని అన్నారు. పొలాల్లో దుక్కులు దున్ని సాగుకు సిద్ధం చేస్తున్నారని, పంట పెట్టుబడి సాయం కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు అప్పుల పాలు కాకుండా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం అతి త్వరలో పెట్టుబడి సాయంకింద రైతులకు రైతుభరోసా అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ద్వారకనగర్‌లో సెల్‌టవర్ పనులు నిలిపివేయాలి

**సంగారెడ్డి మున్సిపాలిటి జూన్ 14,ప్రభాతవార్త:** సంగారెడ్డి మున్సిపాలిటీలోని, 12వ వార్డుపరిధిలోగల ద్వారకా నగర్‌లో ఏర్పాటు చేయతలపెట్టిన సెల్‌టవర్ నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక కౌన్సిలర్ పొన్న రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనివాసులు జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు.సెల్‌టవర్ ఏర్పాటు చేయడం స్థానికులకెవరికి ఇష్టలేదని పనులు నిలిపివేయాలని వారు కోరారు.పనులు నిలపుదలకు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు వినతి పత్రంలో కోరారు. ఈసందర్భంగా కౌన్సిలర్ పొన్న రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ సెల్‌టవర్ పనులు చేపడితే అందోళన చేస్తామని హెచ్చరించారు.



నేలకూలిన చెట్లు

## సిర్గాపూర్‌లో దంచికొట్టిన భారీ వర్షం
### -నేలకూలిన చెట్లు, విద్యుత్ స్థంభాలు

**సిర్గాపూర్, జూన్ 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు నల్లవాగు తదితర గ్రామాల్లో గురువారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాం కురిసి గ్రామాన్ని అతలాకుతలం చేసింది. సాయంత్రం మేఘాలు కమ్ముకుని ఉరుములు, మెరుపులతో వర్షం పడటంతో గ్రామంతో పాటు గ్రామ శివారులోని చెట్లు నేలకూలాయి.మండలంలోని నల్లవాగు గ్రామంలో భారీ వర్షానికి విద్యుత్ స్థంభాలు నేలపడటంతో విద్యుత్ సరఫరా అగిపోయింది. భారీ వర్షం కురియడంతో గ్రామస్థులు భయాందోళన చెందారు. లోతట్టు ప్రాంతాల జలమయం అయ్యాయి.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్ల పట్టివేత

**బెజ్జంకి, జూన్ 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తోటపల్లి గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగు నుంచి ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు వాగులోకి వెళ్లే మార్గంలో జెసిబితో కాలువ తీయడం జరిగిందని ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసిన దృశ్యం

# అయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలి
### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/నంగునూర్, జూన్ 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నర్మెటలో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి శుక్రవారం పరిశీలించారు. సుమారు రూ.300 కోట్లతో నిర్మిస్తున్న ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టినట్లు టిజి ఆయిల్ ఫెడ్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండడంతో అసహనం వ్యక్తంచేశారు. నిర్ణీతకాలంలో ఫ్యాక్టరీ పనులు పూర్తి చేయాలన్నారు. ఫ్యాక్టరీ పనులు వేగంగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్ సూచించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన అదేశించారు. జిల్లాలో ఆయిల్‌ఫామ్‌పంట దిగుబడి వస్తున్న క్రమంలో ఫ్యాక్టరీ నిర్మాణం పనులు మరింత వేగవంతం చేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సువర్ణ,టీజీ అయిల్ ఫెడ్ అధికారులు ఉన్నారు.

**అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలి**

సిద్దిపేట పట్టణ పరిధిలోని నర్సాపూర్‌లో గల గుండ్లచెరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని మండల పరిషత్ ప్రాథమిక, ఉన్నత పాఠశాల కోసం మళ్లీ ఉపయోగించేకునేందుకు అదనంగా గదుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు. కెసిఆర్ నగర్‌లో డబుల్ బెడ్ ఇండ్లు నిర్మించే నాటికి నర్సాపూర్ గుండ్లచెరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 40 మంది విద్యార్థులు ఉండేవారని డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించిన తర్వాత 8,200 మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాలకు రావడంతో పాఠశాల భవనం సరిపోక డబుల్ బెడ్ రూం ఇండ్లలో తాత్కాలికంగా పాఠశాల ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న నర్సాపూర్ గుండ్ల చెరువు ప్రాథమిక పాఠశాలను సందర్శించి గదులను పాఠశాల ఆవరణను పరిశీలించారు. పాఠశాలలో గల మొత్తం మూడు గదులు ఉపయోగించడానికి అనుకూలంగా ఉన్నాయని అలాగే డబుల్ బెడ్ రూం ఇండ్ల మధ్య దాదాపు ఒకటన్నర ఎకరం ఖాళీ స్థలం పాఠశాల అవరణలో ఉండడాన్ని గమనించి ప్రాథమిక పాఠశా లలోపాటు ఉన్నత పాఠశాల ఇందులోనే నిర్వహిం చేందుకు అసరమైన అదనపు తరగతి గదుల నిర్మా ణానికి విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులతో ప్రతి పాదనలు తయారు చేసి పంపాలని విద్యాశాఖ సెక్టో రల్ అధికారి రామస్వామి, ఎ ంఈవో యాదవరెడ్డినరి జిల్లా కలెక్టర్ అదేశించారు.



ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి



సిఎంకు మనవడితో కూడిన ఫొటో ఫ్రేమ్‌ను అందచేస్తున్న ఆగమప్ప

## సిఎంకు ఫొటోఫ్రేమ్ అందించిన మూగ ఆర్టిస్టు

**సిర్గాపూర్, జూన్ 14,ప్రభాతవార్త:** మండలంలోని కడ్‌పల్ గ్రామానికి చెందిన కళాకారుడు ఆగమప్ప(మూగ చెవిటి) ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితోపాటు మనవడి చిత్రపటాలను గీసి గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందచేశారు. హైదారాబాద్‌లోని సిఎం క్యాంప్ కార్యాలయానికి జహీరాబాద్ ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్, టిపిసిసి సభ్యులు కర్నె శ్రీనివాస్‌తో సిఎం చెంతకు చేరుకుని తాను గీసిన చిత్రపటాలను సిఎంకు అందచేశారు. చిత్రపటాలను చూసిన రేవంత్‌రెడ్డి ఆనందానికి గురై ఆగమప్పను అభినందించారు. పేదఆర్టిస్టు ఆగప్పను ఆదుకోవాలని ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్ సిఎం రేవంత్‌రెడ్డికి వినతి చేయడం సిఎం సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు.

## చిన్నారితో అక్షరాభ్యాసం చేయించిన కలెక్టర్



విద్యార్థితో అక్షరాభ్యాసం చేయిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**కంది, జూన్ 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు కాశీపూర్, చెర్లగూడెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం ప్రొఫసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరై సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని పురస్కరించుకుని కంది పాఠశాలలో చిన్నారితో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తువులను అందించారు. కంది పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించిన కాశీనాథ్‌కు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో డిఈఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ వెంకట నర్సింహా, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపిడిఓ శ్రీనివాస్, సిఎంఓ వెంకటేశం, మండల నోడల్ అధికారి జోగప్ప, అమ్మ ఆదర్శ పాఠశాల కమిఇ చైర్మన్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాదా సీదాగా మండల సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపిపి అరుణాదేవి

**నంగునూర్, జూన్ 14, ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్‌కు ముందు రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సహాయంతో పాటు రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఎంపిపి జాప అరుణాదేవి తీర్మాణం ప్రవేశపెట్టగా ఎంపిటిసి సభ్యులు అమోదం తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జాప అరుణాదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం సాదా సీదాగా జరిగింది. వ్యవసాయ, పశుపోషణ, వైద్య అరోగ్య,పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమం, విద్యుత్, మిషన్ భగీరథ, విద్యాశాఖ అధికారులు తమ తమ శాఖల ప్రగతిని చదివి వినిపించారు. మూడు నెలలకోసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకానీ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి సభ్యులు తీర్మాణం చేశారు. గ్రామ పంచాయతీలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు సైతం సమావేశానికి డుమ్మా కొట్టడం ఏమిటని ఎంపిటిసిలు ప్రశ్నించారు. అర్టీసి, ఈజీఎస్, అర్‌అండ్‌బి,ఉద్యానవన, ఎక్సైజ్, మత్స్య, పట్టుపరిశ్రమ శాఖల అధికారులకు నోటీసులు పంపుతామని ఎంపిడిఓ వేణుగోపాల్ తెలిపారు. సమావేశంలో జడ్పీటిసి తడిసిన ఉమా, ఎంపిపి ఉపాధ్యక్షురాలు కర్ణకంటి రేణుకా, పిఏసిఎస్ చైర్మన్ మైపాల్‌రెడ్డి, ఎంపిటిసిలు, కో-అప్షన్‌సభ్యులు రహీంపాషా, అధికారులు పాల్గొన్నారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో ఆర్‌ఎంపి క్లినిక్ దగ్ధం

**చిన్నశంకరంపేట, జూన్ 14,ప్రభాతవార్త:** విద్యుదాఘాతంతో ఆర్‌ఎంపీ క్లినిక్ దగ్ధమైన సంఘటన మండల కేంద్రమైన చిన్నశంకరంపేటలో శుక్రవారం నాడు చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు రామలింగం తన రెకుల షెడ్డులో వైద్యశాల నిర్వహిస్తూ, రోగులకు మందులను అందిస్తుంటాడు. ఉదయం విద్యుత్తు తీగలు అంటుకొని ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. స్థానికులు నీళ్ల పోసి మంటలను ఆర్పడానికి ప్రయత్నించినప్పటికి అందులోని మందులు, వైద్య పరికరాలతో పాటు, రూ.30వేల నగదు కూడ పూర్తిగా కాలిపోయి, సుమారు రూ.15లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు రామలింగం తెలిపాడు. ఈ ఆర్‌ఎంపీ క్లినిక్‌ను నమ్ముకునే జీవిస్తున్నానని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆయన కోరారు.



చిన్నశంకరంపేటలో విద్యుదాఘాతంతో కాలిపోయిన ఆర్‌ఎంపీ క్లినిక్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీదేవి

## న్యాయ సలహాకేంద్రంలో భూసమస్యలకు పరిష్కారం

### సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ శ్రీదేవి

**ఆమనగల్లు, జూన్14, ప్రభాతవార్త:** న్యాయ సలహాకేంద్రాల ద్వారా రైతుకు భూసమస్యల పరిష్కారం లభిస్తుందని సీనియర్ సివిల్ జడ్జీ సెక్రటరీ శ్రీదేవి అన్నారు. భూసమస్యల సమస్యలను ఎదుర్కొంటున్న రైతుకు ఉచితంగా న్యాయ సలహాలు అందిస్తామని ఆమె వివరించారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని రైతు వేదిక భవనంలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ రంగారెడ్డి జిల్లా ఆధ్యర్యంలో వ్యవసాయ న్యాయ సలహా కేంద్రం నిర్వహించారు. జిల్లా వ్యవసాయాధికారిణి గీతారెడ్డి అధ్యక్షతన జరిగిన సహాయ సంచాలకురాలు సుజాత అధ్యక్షతన జరిగిన సమాకార్యక్రమానికి జిల్లా జడ్జీ సెక్రటరీ శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై పలు సలహాలు సూచనలు అందజేశారు. భూతగదాల పరిష్కారం కోసం న్యాయ సలహాకేంద్రాలు కృషి చేస్తాయన్నారు. రైతులు అధైర్యపడకుండా భూసమస్యల నుండి విముక్తి పొందాలన్నారు. తక్కువ ధరలకు ఆకర్షితులు కాకుండా రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని సాగులో అధిక దిగుబడులను పొందాలని సూచించారు. ఆకర్షనీయమైన ముద్రణలతో రైతన్నలను మోసం చేస్తారని, మోసపూరిత ప్రకటలను, కుట్రలను రైతులు అవగాహన పెంపొందించుకుని తిప్పికొట్టాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి, ఇంచార్జ్ ఎంపీడీఓ శ్రీకాంత్, ఎంపీపీ అనిత, వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, ఎంపీఓ శ్రీలత, మార్కెట్ కమిటీ సెక్రటరీ, సింగిల్ విండో చైర్మన్ గంపవెంకటేశ్‌గుప్త, మున్సిపాలిటీ కమీషనర్ వసంత, ఏఈఓలు రాణీ, మీనాక్షి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలి



ఆమనగల్లులో నిరసన వ్యక్తం చేస్తున్న ఎన్ఎస్‌యుఐ నాయకులు

**ఆమనగల్లు, జూన్14, ప్రభాతవార్త:** ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో అవకతవకలు చోటుచేసుకున్నాయని, పరీక్ష నిర్వహణపై సమగ్ర దర్యాప్తు చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి ఎండీ ఫరీద్ అన్నారు. నీట్ ఫలితాలను నిలిపి వేసి పరీక్షను వెంటనే రద్దు చేసి తిరిగి నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలోని డా.బీఆర్, అంబేద్కర్ విగ్రహం ఎదుట నీట్ పరీక్షల నిర్వహణ తీరును నిరసిస్తూ స్థానిక ఎన్ఎస్‌యుఐ శ్రేణులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి ఎండీ ఫరీద్ ముఖ్య అతిథిగా హాజరైనారు. నీట్ పరీక్షలను నిర్వహించడంలో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. అవకతవకలపై సమగ్ర విచారన జరిపి అందుకు భాధ్యతగా కేంద్ర విద్యాశాఖమంత్రిని డిస్మిస్ చేయాలని ఫరీద్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం చేంసేందుకు వెంటనే పరీక్షలను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాజిమొగ్గల మహేశ్, అబ్దుల్, రాహుల్, కృష్ణానాయక్, అలీమ్, నాజర్, మహేశ్ తదితరులు ఉన్నారు.

## నేటి బాలల చదువు రేపటి భవితకు వెలుగు

### కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి



విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి

**కేశంపేట, జూన్ 14 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏంఈవో హానోహార్ ఆధ్వర యంలో నిర్వహించడం జరిగింది. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుందని నేటి విద్యార్థులు భావితరాలకు పట్టుకొమ్మలని బాల్యంలోనే విద్యార్థులు మంచిగా చదువుకోవాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అప్పుడే విద్యార్థుల భవిష్యత్ సజావుగా సాగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంన్‌చార్జి ఎంపిడివో రవిచెంద్రకు మార్‌రెడ్డి ఎంపివో నర్సింహ హైస్కూల్ హెచ్‌ఎం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం విద్యావతి ఉపాధ్యాయులు అంగన్‌వాడీ టీచర్లు సిబ్బంది చిన్నారులు విద్యార్థులు సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## నిర్దవెల్లిలో ఎస్సీకాలనీలో నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే

**కేశంపేట, జూన్ 14 ప్రభాతవార్త** మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో నీటి సమస్య ఏర్పడింది. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన ఎమ్మెల్యే నిధులనుంచి కొత్త బోర్ మోటార్‌ను వేయించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయ కులు బోరు మోటార్‌ను ప్రారంభించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులకు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భద్రప్ప నాయకులు వెంకట్ రెడ్డి దిద్దెల జంగయ్య బడక మల్లయ్య ముత్యాలు సిల్వేరు చంద్రయ్య రాజేందర్ అమేర్ రామకృష్ణ చిల్వేరు చిన్న మల్లయ్య రొయ్యల జంగేశ్ జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లోరెండు స్కూల్ బస్‌లు, 4 వాహనాలు సీజ్

**నర్సాపూర్ జూన్ 14. ప్రభాతవార్త :** నర్సాపూర్ పట్టణంలో శుక్రవారం రవాణా శాఖ అధికారులు వాహనాల తనిఖీ లు నిర్వహించారు. ఈసందర్భంగా రవాణ శాఖ అధికారి వెంకటస్వామి మాట్లాడు తూ నర్సాపూర్ పట్టణంలో పలు వాహనాలను తనిఖీ చేస్తుండగా రెండు స్కూల్ బస్‌లు, 4 గూడ్స్ వాహనాలను పట్టుకొని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈమేరకు నర్సాపూర్ పట్టణంలోని డాన్‌బాస్కో స్కూల్ బస్, అక్షర స్కూల్ బస్ లు ఫిట్నెస్ లేనందున 4 గూడ్స్ వాహనాలకు సరియైన ధృవపత్రాలు లేనందున వీటిని 6 వాహనాలను సీజ్ చేశామని తెలిపారు సీజ్ వాహనాల ను స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఆయన తెలిపారు.

### బోనస్‌ను ప్రకటించిన పీఎన్బీ మెట్‌లైఫ్

పీఎన్బీ మెట్‌లైఫ్ భారతదేశంలోని ప్రముఖ బీమా కంపెనీలలో ఒకటి. 5,82 లక్షల మంది కస్టమర్లకు ప్రయోజనం చేకూర్చే అర్హత కలిగిన పాలసీదారులకు రూ.930 కోట్ల బోనస్ ప్రకటించింది. ఈ మైలురాయి కస్టమర్ కేర్ ఆర్థిక భద్రత వ్యక్తులు వారి పెద్ద కలలను సాధించడా నికి సహాయం అందించడంలో పీఎన్బీ మెట్‌లైఫ్ తిరుగులేని నిబద్ధత ను ప్రదర్శిస్తుంది.



## సొంత ఖర్చులతో అక్షరాభ్యాసం చేయించడం అభినందనీయం : చింతకాయల జంగయ్య

**కల్కచర్ల, జూన్14, ప్రభాతవార్త:** తన సొంత ఖర్చులతో పాఠశాల విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం అభినందనీయమని చింతకాయల జంగయ్య అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని పీరంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఇన్‌చార్జి హెడ్మాస్టర్ మానస శివవర్ధన్ తన సొంత ఖర్చులతో విద్యార్థులకు పలకలు నోట్ బుక్స్ అందజేశారని తెలపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల ప్రాంగణంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం జయమ్మ

## తరగతులు ప్రారంభమవుతున్నాయి

### రాయికల్ ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం జయమ్మ

**షాద్‌నగర్, జూన్ 14, (ప్రభాతవార్త) :** 2024-25 విద్యాసంవత్సరాన్ని పురస్కరించుకొని పాఠశాలలు పున: ప్రారంభమయ్యాయని, రెండు రోజులు గడుస్తున్నా విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉందని, తల్లిదండ్రులు విద్యార్థులను వెంటనే పాఠశాలలకు పంపించాలని రాయికల్ ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం జయమ్మ కోరారు. పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ... తల్లిదండ్రులు మీమీ పిల్లలను ఇంటి దగ్గర ఉంచుకోకుండా పాఠశాలలకు పంపాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న యూనిఫామ్స్, పుస్తకాల పంపిణీ చేయడం జరుగుతుందని విద్యార్థిని విద్యార్థులు పాఠశాల అసెంబ్లీలో ఉండేటట్లు సహకరించాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సహితం పాఠశాలలో ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే తల్లిదండ్రుల సమావేశానికి హాజరు కావాలని, పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి మీమీ అమూల్యమైన సలహాలు, సూచనలు ఇవ్వాలనిని ఆమె కోరారు. మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పాటు అందించగలరని సదా మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు మా సర్వశక్తులు వడ్డి శ్రమిస్తామని వారు పేర్కొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం : ఎమ్మెల్యే శంకర్

- షాద్‌నగర్ ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన శిబిరం
- హాజరైన ఎమ్మెల్యే, జిల్లా వైద్యాధికారి, తదితరులు



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లావైద్యాధికారి వెంకటేశ్వరరావు

**షాద్‌నగర్, జూన్ 14, (ప్రభాతవార్త) :** ఆపద సమయంలో ఉన్న వ్యక్తులకు రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరు వీలైనంత వరకు రక్తదానం చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం రక్తదాన దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో డీప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రక్తదాన శిబిరాన్ని ప్రారంభించగా, వైద్యాధికారి దాతల నుంచి రక్త సేకరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... ఒకరికి రక్తదానం చేయడం వల్ల అతనిపై ఆదరపడే ఎన్నో జీవితాలను నిలబెట్టిన వారిమి అవుతామని అన్నారు. ఒక వ్యక్తి ప్రతి మూడు నెలలకు ఒక సారి రక్తదానం చేయొచ్చని, తద్వారా రక్తదాతల్లో సహితం నూతన రక్తం ఉత్పత్తి అయిన మరింత చురుకుదనం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఎల్ఓ డాక్టర్ అరుణ, ఇమినైజేషన్ అధికారి స్వర్ణకుమారి, జిల్లా ఇంఛార్జ్ ఏఓ మాస్ మీడియా ఆఫీసర్ కె.శ్రీనివాస్, ఆసుపత్రి సూపరింటెంట్ శ్రీనివాస్‌రెడ్డి, రక్తనిధి ఇంఛార్జ్ డాక్టర్ మాధవి, హెల్త్ ఎడ్యూకేటర్ జె.శ్రీనివాసులు, జె.శ్రీహరి, వైద్య సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు బాబర్‌ఖాన్, బాల్‌రాజ్, రఘు తదితర్రులు పాల్గొన్నారు.

## పాల బిల్లులు చెల్లించలేదని పాడి రైతుల ధర్నా



పాలకేంద్రం వద్ద ధర్నా చేస్తున్న పాడీ రైతులు

**షాద్‌నగర్, జూన్ 14, (ప్రభాతవార్త) :** నాలుగు నెలల నుంచి పాలు పోస్తున్న వాటి బిల్లులు మంజూరు కావడం లేదని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని విజయ పాల కేంద్రం వద్ద ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ... నాలుగు నెలలను నుంచి బిల్లులు రాకపోతే ఎలా బ్రతకాలని, పశువులకు దాన కొనడం కూడా చాలా కష్టంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాల వ్యాపారంపైనే ఆదారపడి తమ కుటుంబాలు వెల్లదీస్తున్నామని, కానీ నేటికి బకాయిలు రాకపోవడంతో పిల్లల స్కూల్ ఫీజులు సహితం కట్టలేకపోతున్నామన్నారు. ఈ విషయమై స్పందించిన డీడీ మాట్లాడుతూ... గత మూడు నెలల నుంచి బిల్లుల ఇవ్వకపోడం వాస్తవమేనని, కానీ బూత్‌కు వచ్చే పాలు పూర్తిగా అమ్ముడు పోక ఈ సమస్య వస్తుందని ఆయన వివరించారు. సుమారు 4 లక్షల లీటర్ల పాలు వస్తుంటే 2 లక్షల లీటర్ల పాలు మాత్రమే అమ్ముడుపోతున్నాయని, మిగిలిన వాటిని పాల పౌడర్ తయారు చేయడానికి ఉపయోగించడం జరుగుతుందని అన్నారు. రావల్సిన డబ్బులు వచ్చిన వెంటనే వారంలోగా పాడి రైతులకు డబ్బులు అందజేస్తామని వారు రైతులకు నచ్చజెప్పి పంపించారు.

## ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎంఈవోకు వినతి

**నర్సాపూర్ జూన్ 14. ప్రభాతవార్త :** నర్సాపూర్ పట్టణంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని జాతీయ మాల మహనాడు జిల్లా యువజన అధ్యక్షులు దాడిగె నరేశ్ శుక్రవారం నర్సాపూర్ మండల విద్యాదికారి బుచ్యానాయక్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దాడిగె నరేశ్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో విద్యా హక్కు చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బిసి , మైనార్టీ విద్యార్థులకు 23 శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలని ఉన్నప్పటికి ప్రవేటు పాఠశాలలో అమలు కావడం లేదన్నారు. కాగా ఇతర జిల్లాల్లో ఈ చట్టం అమలవుతున్నా ఈజిల్లాలో అమలు కావడం లేదన్నారు. ఈ విషయమై గత 2 సంవత్సరాలగా తమరికి వినతి చేస్తున్నా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా మండల విద్యాధికారుల ప్రైవేటు పాఠవాలలను సందర్శించి పరిశీలించి పేద విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శివరాజ్‌కు మద్దతుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మైనార్టీలు

## పండగ శివరాజుకు న్యాయం చేయాలి

### - భూమి కోల్పోయిన శివరాజుకు మద్దతుగా చించోడ్‌లో రిలే నిరహార దీక్షలు : సంఘీభావం తెలిపిన మైనార్టీలు

**షాద్‌నగర్, జూన్ 14, (ప్రభాతవార్త) :** భూ కబ్జాదారుల ఆగడాలకు బలైన పండుగ శివరాజుకు న్యాయం చేయాలని చించోడ్ గ్రామంలో మైనార్టీలంత ఏకమై శివరాజ్‌కు సంఘీభావం తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలం చించోడ్ గ్రామానికి చెందిన పండగ శివరాజ్ గత కొన్ని రోజులుగా తనకు న్యాయం చేయాలని గ్రామంలో టెంట్ వేసుకొని నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆయనకు మద్దతు తెలుపుతూ గ్రామస్థులంతా ఏకమై నిరసన దీక్షల వద్దకు చేరుకొని సంఘీభావం తెలుపుతున్నారు. పండగ శివరాజ్‌కు జరిగిన అన్యాయం మరెవ్వరికీ జరగడానికి వీలు లేదని, అందుకే ప్రతి ఒక్కరు ఆయనకు మద్దతు తెలుపుతున్నామని అన్నారు. అందులో భాగంగా శుక్రవారం గ్రామ మైనార్టీలు అంత కలిసి గ్రామంలోని మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం శివరాజుకు మద్దతు తెలుపుతూ దీక్ష శిబిరంలో దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మైనార్టీలు మాట్లాడుతూ... రోజు రోజుకు భూ కబ్జాదారులు పెట్రేగిపోతున్నారని, వారి ఆగడాలకు కళ్లెం వేయకపోతే సామాన్య ప్రజలు, రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఈ భూ కబ్జాదారుల ఆక్రమణలు ఆపాలని వారు డిమాండ్ చేశారు. భూకబ్జాదారుల వల్ల భూమి కోల్పోయిన శివరాజ్‌కు అధికారులు తక్షణమే న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మైనార్టీలు సలీం, గౌస్మియా తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి



వ్యవసాయ అధికారి శిరీషకు వినతి పత్రాన్ని సమర్పిస్తున్న దృశ్యం

**కేశంపేట, జూన్ 14 ప్రభాతవార్త** రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించి రైతులను రాజులు చేసే విధంగా చూడాలని కేశంపేట మాజీ వైస్ ఎంపిపి బిజెపి సీనియర్ నాయకులు పసల నరసింహ యాదవ్ అన్నారు. శుక్రవారం వ్యవసాయ అధికారి శిరీషకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు ఇవ్వకుండా అరికట్టాలని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి రైతే రాజు అనే నినాదాన్ని మాటల్లో కాదు చేతల్లో చూపెట్టాలని రైతు నష్టపోతే సమాజం నష్టపోతుందని కాబట్టి రైతులకు అన్యాయం జరగకుండా నాణ్యమైన విత్తనాలు మాత్రమే ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట బారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు కరెడ్ల నరేందర్‌రెడ్డి కమ్మరి మహేష్ కల్వకోలు తిరుపతి కుమారస్వామి జట్టూరి గోపాల్‌రెడ్డి అనేమోని పారేస్ మరియు అల్లం ప్రతాప్‌రెడ్డి, చందు సతీష్ పాండు సురేష్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలుడు అదృశ్యం

**మేడ్చల్, జూన్ 14, ప్రభాతవార్త :** మతిస్థిమితం సక్రమంగా లేని ఓ బాలుడు అదృశ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని సైదాబాద్‌లోని చిల్డ్రన్స్ హోం నుండి అనురాగ్ (12) అనే బాలుడిని ఈ నెల 13 వ తేదిన తీసుకొచ్చి మేడ్చల్ పట్టణంలోని ఉమానగర్ కాలనీలో గల మనో వికాస్ కేంద్రంలో చేర్పించారు. కాగా మతిస్థిమితం సక్రమంగా లేని అతను శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి కేంద్రంలో కనిపించడం లేదని, అతని కోసం పరిసర ప్రాంతంలో వెతికినా ఆచూకి లభించకపోవడం కేంద్రం వార్డెన్ సిస్టర్ లత మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ తెలిపారు.

## ప్రజా పాలన కేంద్రం ప్రారంభం



ప్రజాపాలన కూంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

**బంట్వారం, జూన్ 14 (ప్రభాత వార్త):** మండల కేంద్రవలో శుక్రవారం ప్రజా పాలన కేంద్రాన్ని అధికారులు ప్రారంభించారు. మండల వ్యాప్తంగా ప్రజలకు ఎదు రయ్యే సమస్యల పట్ల ఫిర్యాదు చేసుకోవాలని ఎంపీఓ విజయ్‌కుమార్ తెలియజేశారు. ప్రధానంగా కాంగ్రేస్ ప్రకటించిన గ్యారంటీ పథకం విద్యుత్ పై ఫిర్యాదు చేసుకోవాలని చెప్పారు. ఫిర్యాదులను లిఖితపూర్వకంగా మండల పరిషత్ కార్యాలయంలోని ప్రత్యేక కౌంటర్‌లో అందజేయాలని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియేగం చేసుకోవాలని తెలియజేశారు.



మెడికల్ కిట్ల పంపిణీలో ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిడివో, ఐసిడిఎస్ ,సిడిపివో ,అంగన్‌వాడీ టీచర్లు

## ఇబ్రహీంపట్నం సిడిపిఓ శాంతి శ్రీ సేవలు భేష్

### -ఎంపిపి కొప్పు సుకన్య భాష

**యాచారం జూన్14, ప్రభాతవార్త :** అంగన్‌వాడీలలో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తూ వారి ఆరోగ్యం రక్షణ కోసం మెడికల్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని యాచారం ఎంపిపి కొప్పు సుకన్య భాష పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బడులు అంగన్‌వాడీలు పున:ప్రారంభమైన సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లకు ఆయాలకు చీరలు, చిన్నారులకు మెడికల్ కిట్లను అందజేత కార్యక్రమాన్ని ఎంపిపి కొప్పు సుకన్య అధ్యక్షతన ,ఎంపిడివో ,నరేందర్ రెడ్డి, సిడిపిఓ శాంతి శ్రీ, సూపర్‌వైజర్లు తులసి అంగన్‌వాడీ టీచర్ రాజ్యలక్ష్మిలతో కలిసి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి, జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, సిడిపిఓ ,ఎంపిడివోలు హాజరయ్యారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ...ఇబ్రహీంపట్నం ఐసిడిఎస్ సిడిపిఓ శాంతశ్రీ మెరుగైన సేవలందిస్తున్నారని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాలలో అంగన్‌వాడీల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రభుత్వ క్షేత్రస్థాయి కార్యకలాపాలని అంగన్‌వాడీలతో చేయిస్తారని వారు నిర్ధారిత సమయంలో చురకైన పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాలలో నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తూ, అంటువ్యాదుల, సీజనల్ వ్యాధుల నుండి నివారించేందుకు మెడికల్ కిట్లను చిన్నారులకు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. పారాసెటమల్ టాబ్లెట్ సిరపలను అందజేస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ సిబ్బందికి నాణ్యమైన చీరలు ఏకరూప దుస్తుల ఉండేందుకు పంపిణీ చేసినట్లు తెలిపారు.

## త్వరలో తహసీల్దార్లకు మరిన్ని లాగిన్లు

**యాచారం జూన్14, ప్రభాతవార్త :** ధరణిలో ఇబ్బంది పడుతున్న ఇబ్బందులకు గురైన రైతులకు 15 రోజుల్లో తహసీల్దార్ కార్యాల యంలోనే సమస్య పరిష్కారం కాబోతుందని అధికారులు పేర్కొంటున్నారు. ధరణి మార్పు జరగక పోయినా తహసీల్దార్ కార్యాల యంలోనే సులభతరంగా పనులు పూర్తి కానున్నాయి. గత పది సంవత్సరాలుగా బాధిత రైతులు ఆర్డీవో కార్యాలయం, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగే ఓపికలేక విసుగెత్తి పోయారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మార్పులు చేద్దాం అనుకున్న సాంకేతిక కారణంగా ధరణి మార్పు చేయక పోయినా రైతులకు కావాల్సిన పనులు తహసీల్దార్ కార్యాల యంలోనే పూర్తి కానున్నాయి అంటున్నారు. రైతులు అపోహలకు వెళ్లవద్దని త్వరలోనే అధికారికంగా లాగిన్‌లు ఇవ్వనున్నట్లు సమాచారం.



యాచారం తహసీల్దార్ కార్యాలయం

## గొర్ల మందల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి

**యాచారం జూన్14, ప్రభాతవార్త :** గొర్ల మందల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటి సీఐ నర్సింహా రావు సూచించారు. గొర్రెకాపరులు, యజమానులను గుర్తుతెలియని దుండగులు బెదిరించి గొర్లను అపహరించేందుకు యత్నిస్తున్నారని అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇటీవల మందల నుంచి గొర్రెలను అపహరించిన ఘటనలు అనేకం ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. దొంగలు మంద వద్దకు వచ్చి బెదిరిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు.

## ఎల్ఎఫ్ఎల్ ,హెచ్‌ఎం ప్రమోషన్ కోసం ధృవపత్రాల పరిశీలన

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లాలోని సమస్త ఎస్‌జిటి ఉపాధాయయులకు డిఈడి, టిటిసి అర్హత గల వారికి శనివారం (నేడు) ఉదయం 11 గంటలకు వికారాబాద్‌లో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఎల్ఎఫ్ఎల్ , హెచ్‌ఎం ప్రమోషన్ కోసం ధృవపత్రాల పరిశీలన జరుగుతుందని జిల్లా విద్యాధికారి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...డిఎస్సి 2003 వరకు నియామకం అయినటువంటి డిఈడి, టిటిసి అర్హత గల ఎస్‌జిటి ఉపాధ్యాయులు ఒరిజినల్ సర్వీస్ రిజిస్టర్, ఒరిజినల్ సర్టిఫికెట్స్, ర్యాంకు కార్డు, అపాయింట్మెంట్ ఆర్డర్ ఒక సెట్ జిరాక్స్ కాపి తీసుకొని హాజరుకావాలని అలాగే సంబంధిత ఫార్మాట్ కూడా తీస్కోని రాగలరని జిల్లా విద్యాశాఖ అధికారి తెలియజేశారు.

## 65 సార్లు రక్తదానం చేసిన పాపారావుకు అభినందన వెల్లువ

**నర్సాపూర్ జూన్ 14. ప్రభాతవార్త :** రక్తదానం మహాదానమని నమ్మి 65 సార్లు రక్తదానం చేసిన నర్సాపూర్ పట్టణానికి చెందిన పుకపాలక సంఘం బిల్ కలెక్టర్ బాదె పాపారావుకు అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నర్సాపూర్ పురపాలక సంఘం చైర్ పర్సన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ అధ్వర్యంలో పురపాలక సంఘం అదికారులు, సిబ్బంది ల సమక్షంలో అభినం దనల వెల్లువకురిపించారు. ఈ సందర్భంగా బాదె పాపారావును పురపాలక సంఘం చైర్ పర్సన్ అశోక్‌గౌడ్, కమీషనర్ జైత్‌రామ్ నాయక్ లు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ మేరకు నర్సాపూర్ పట్టణానికి చెందిన పురపాలక సంఘం బిల్ కలెక్టర్ బాదె పాపారావు 65 సార్లు రక్తదానం చేసినందులకుగాను గవర్నర్ చేతుల మీదుగా అవార్డు ను తీసుకున్నారు. రక్తదానం చేసిన బాదె పాపారావు అందరికి ఆదర్శంగా నిలిచారు. ఈమేరకు ప్రతి ఒక్కరు ఆయనను అభినందించాలి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పంబళ్ళ రాంచందర్, వంటెద్దుబాల్‌రెడ్డి, ఆంజనేయు లుగౌడ్, పురపాలక మేనేజర్ మధుసూదన్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో సామూహిక అక్షరాభ్యస కార్యక్రమాలు

**నర్సాపూర్ జూన్ 14. ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్రిష్టాత్మకంగా చేపట్టిన బడి బాట కార్యక్రమంలో బాగంగా శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలోని పలు గ్రామాల పాఠశాలలో అంగన్‌వాడి కేంద్రాల్లో సామూహిక అక్షరాబ్యాస కార్యక్రమాలను నిర్వహించారుఈ మేరకు నర్సాపూర్‌మున్సిపాలిటీ పరిధిలోని హన్మంతాపూర్ గ్రామంలో నర్సాపూర్ మునిసఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్, మండల విద్యాదికారి బుచ్యానాయక్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంచందర్ ల అధ్వర్యంలో హన్మంతాపూర్‌లోని చిన్నారుల చేత సామూహిక అక్షరాబ్యాసం చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాటశాలలోనే నాణ్యమైన విద్యఅందుతుందన్నారు. శిక్షణ పొందిన, అనుభజ్ఞులైన ఉపాధ్యాయులున్నందున పిల్లలకు నాణ్యమైన విద్య బోదనా ప్రభుత్వ పాఠశాలలోనే అందుతుందన్నారు. ఈమేరకు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్, మండల విద్యాదికారి బుచ్యానాయక్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంచందర్ ల తో పాటు ఏఎపిసి చైర్మన్ పద్మ, అంగన్‌వాడి టీచర్ పుష్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

### లింగాపూర్ పాఠశాలలో అక్షరాబ్యాసం

లింగాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో బడి బాట కార్యక్రమంలో బాగంగా చిన్నారులకు సామూహిక అక్షరాబ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎంపిటిసీ శ్రీనివాస్‌గుప్త హాజరై చిన్నారుల చేత అక్షరాబ్యా సం చేయించారు. అనంతరం పాఠశాల విధ్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు అందజేయడం జరిగింది.

## రీజినల్ రింగ్ రోడ్డుకు రైతులు సహకరించాలి : ఆర్డీవో

**నర్సాపూర్ జూన్ 14. ప్రభాతవార్త :** ప్రభుత్వం చేపట్టిన రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి రైతులు సహకరించాలని నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంంలోని రైతు వేదిక లో శివ్వంపేట భూనిర్వాసితుల రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి శివ్వంపేట మండల పరిధిలోని గుండ్లపల్లి, పాంబండ, ఉసిరికపల్లి, పోతుల గుడా, లింగోజి గుడా , కోత్తపేట తదితర గ్రామాల భూనిర్వాసితు రైతులు పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రీజనల్ రింగ్ రోడ్డులో భూనిర్వాసిత రైతులు వారు కోల్పోతున్న భూమి వివరాలను తెలియజేయాలన్నారు. అందులో ఏమైనా తప్పులు, పొరపాట్లు ఉంటే వాటిని సరిచేయడానికి దరకాస్తులు ఇవ్వాలన్నారు. భూనిర్వాసితులు ఇచ్చిన దరఖాస్తులను విచారణ చేసి వాటిని సరిచేయడం జరుగుతుందాన్నరు. అదేవిదంగా ప్రభుత్వ నిభందనల ప్రకారం భూమి విలువలను బట్టి భూనిర్వాసితుల రైతులకు నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తో పాటు ఎక్సైజ్ సిఐ పద్మ, వివిద శాఖ ల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మహేశ్‌గుప్త ఆర్థిక సాయం

**నర్సాపూర్ జూన్ 8. ప్రభాతవార్త :** శివ్వంపేట మండల పరిధిలోని చిన్న గొట్టిముక్ల గ్రామానికి చెందిన గుమ్మడి శివకుమార్ కు ప్రమాదవశాత్తున భుజం విరగడం తో వారి కుటుంబాన్ని శుక్రవారం మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యులు, ప్రముఖ సంఘ సేవకులు, శివ్వంపేట జడ్‌పిటీసి పబ్బా మహేశ్‌గుప్త పరామర్శించారు. అదేవిదంగా వారి కుటుంభానికి ఆయన స్వంత నిధుల నుండి 10 వేల రూపాయిల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాఈ వాన్డ సభ్యులు సయ్యద్ సలీం, శివకుమార్, రాములు, సయ్యద్ గౌస్, రాహుల్, మణికుమార్, అలీమ్, గుమ్మడి శేకర్, అద్నాన్ ,పిఎంజి యువసేన సభ్యులు నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెదక్ ఎంపి రఘునందన్‌రావు

## పాత, కొత్త సిఎంలను పాతరేసిన ఘనత బిజెపిదే

**ఎంపి రఘునందన్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ గడ్డపై పాత, కొత్త సిఎంలను పాతరేసిన ఘనత బిజెపికే దక్కుతుందని మెదక్ ఎంపి రఘునందన్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని తాడూరి బాలాగౌడ్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన విజయోత్స సభలో అయన పాల్గొని మాట్లాడారు. నాలుగు దశాబ్దాల తర్వాత దేశంలో హాట్రిక్ సాధించి దేశ ప్రధానికి మూడు సార్లు పదవి చేపట్టిన ఘనత నరేంద్రమోడీకే దక్కుతుందన్నారు. బిజెపి కార్యకర్తల కష్ట ఫలితమే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో బిఆర్‌స్ అడ్రస్ లేకుండా పోయిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుంచి బిజెపి కార్యకర్తలు, నాయకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డి, నాయకులు బైరి శంకర్ ముదిరాజ్, విద్యాసాగర్, రాంచంద్రారెడ్డి, కప్పర ప్రసాద్, బాలేష్‌గౌడ్, నలగామ శ్రీనివాస్, జశ్వంతరెడ్డి తదితరులు మాట్లాడారు. అంతకు ముందు పట్టణంలోని భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

## ఎంఈవోను సస్పెండ్ చేయాలి

**ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్**



ఎంఈవోకార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నేతలు

**చేర్యాల, జూన్ 14, ప్రభాతవార్త :** విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మండల విద్యాధికారిని సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ నాయకులతో కలిసి చేర్యాల ఎంఈవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం జనార్ధన్ మాట్లాడుతూ పట్టణంలో ఉన్నా పాఠశాలల సమస్యలపై తమ దృష్టికి తీసుకెళ్దామంటే అందుబాటులో ఉండరని కార్యాలయం కూడా ఎప్పుడు తీసి ఉండదని, ఫోన్ చేసిన నిర్లక్ష ధోరణితో సమాధానం చెబుతారన్నారు. ఎలాంటి అనుమతులు, సౌకర్యాలు లేకుండా నడుతుపున్న ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. అందుబాటులో ఉండకుండా సమస్యలను పరిష్కరించని ఇలాంటి అధికారిని విధుల నుండి తొలగించాలని సంబంధిత అధికారులను వారు కోరారు. కార్యక్రమంలో రామగళ్ళ నరేష్, వెల్పుల ప్రసన్న కుమార్, చెట్ల సమ్మాన్న, సిద్దులు, సుమన్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూంలను పూర్తి చేయాలి



అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**హుస్నాబాద్, జూన్ 14, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లో అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఇండ్ల లబ్దిదారులతో పాటు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లిఖార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తమకు మంజూరైన ఇండ్లు అసంపూర్తిగా ఉన్నాయని, అయినా అందులోనే నివాసం ఉంటూ తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లపై స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సాధించి వాటిని నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డబుల్‌బెడ్‌రూం లబ్దిదారులతో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజులు, బుక్స్ రేట్లు తగ్గించాలి

**-బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేష్‌యాదవ్**



మాట్లాడుతున్న కొమ్ము ఉమేష్‌యాదవ్

**గజ్వేల్, జూన్ 14 (ప్రభాతవార్త):** పట్టణంలో ఉన్న ప్రైవేట్ విద్యా సంస్థల్లో పుస్తకాలు, అడ్మిషన్ ఫీజు, యూనిఫాంలను వాళ్ళకు నచ్చిన రేట్లకు అమ్ముతున్నారని బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము మహేష్‌యాదవ్ విమర్శించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌లో ఉన్న ప్రతి ప్రైవేట్ స్కూల్‌లో సామాన్యులపై అధిక ఫీజు భారం పడుతుందన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదివించాలంటే ఒక విద్యార్థికి సుమారు రూ.లక్ష వరకు ఖర్చు వస్తుందని, ఫీజు భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పుస్తకాల పేరుతో వ్యాపారం చేస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలల వారే పుస్తకాలు తీసుకువచ్చి కమీషన్లపై అమ్ముతున్నారన్నారు. విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై సంబంధిత విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే ఫీజుల భారం తగ్గించకుంటే జిల్లా బిసి సంఘం ఆధ్వర్యంలో పాఠశాలలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

### ఎంపి రఘునందనరావుకు శుభాకాంక్షలు తెలిపిన రాజాగౌడ్

**రాయపోల్ జూన్ 14 ప్రభాతవార్త :** మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావును బిజెపి మండల అధ్యక్షుడు రాజాగారి రాజాగౌడ్, జనరల్ సెక్రెటరీ నీల స్వామి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు నామసాని స్వామి కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో రఘునందన్ రావు మెదక్ ఎంపీగా గెలుపొందడంతో ఆయనను మార్యదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు గుమ్మడి శంకరయ్య, గుమ్మడి యాదగిరి పాల్గొన్నారు.



రఘునందనరావును సన్మానిస్తున్న నేతలు

# సామాన్యుడి నడ్డి విరుస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలు

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజయ్య**



ఉపతహసీల్దార్ కార్తీక్‌కు వినతి పత్రం అందిస్తున్న సీపీఎం పార్టీ నాయకులు

**పటాన్‌చెరు, జూన్ 14,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రైవేటు విద్యా సంస్థలు సామాన్యుడి నడ్డివిరుస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాజయ్య ఆరోపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ, సీపీఐ పటాన్‌చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం ఉప తహసీల్దార్ కార్తీక్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ ప్రవేటు విద్యా సంస్థల్లో అధిక ఫీజులు, డొనేషన్‌లను అరికట్టాలన్నారు. అధిక ఫీజులు వసూలు చేసే వారిపైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, కేసు నమోదు చేయాలని, విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని పెరెంట్స్ కమిటీలను నియమించాలని, సుప్రీం కోర్టు గైడ్ లెన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వెంటనే ఫిజుల నియంత్రణ చట్టం తిసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాటలు చెప్పడం కాదని, చేతలోచూపించాలన్నారు. విద్యారంగంలో ఎం జరుగుతుందో పూర్తిగా పరిశీలించేసి ప్రజలకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. లక్షల రుపాయలు ఫీజుల రూపంలో ప్రవేటు విద్యా సంస్థలు, అడ్డగోలు వసూలు చేస్తున్నాయని, ఫీజులను ఎక్కడ నిర్ణయిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఎవరికి వారే ఫిజులను నిర్ణయించుకోని ప్రజల నడ్డీ విరుస్తున్నాయని విమర్శించారు. ఇటువంటి వారిపైన క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని ఆయన అన్నారు. అధిక ఫిజులు, యాక్టివిటి డొనేషన్‌ల పేరుతో అదనపు వడ్డింపులకు రశీదులు ఉండవన్నారు. అధిక ఫిజులు వసూలు చేసే విద్యా సంస్థల ముందు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. స్టేషనరి, యూనిఫారంలు, ప్రవేటు విద్యాసంస్థల్లో అమ్మకూడదని ప్రభుత్వం జీవో ఇచ్చిన ఏ ఒక్కరూ అమలు చేయడం లేదన్నారు. స్టేషనరి అమ్మడం ద్వారా కూడ కోట్ల రుపాయలు సంపాదిస్తున్నారని, మార్కెట్ రేట్లకంటే అధికంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 25శాతం సీట్లను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉచితంగా ఇవ్వాలని, ఉన్న ఏ ఒక్క విద్యా సంస్థ అమలు చేయకపోవడం శోచనీయన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీలకు అన్యాయం జరుగుతుందని, వాపోయారు. సామాజీక స్పృహ లేకుండా యజమానులు వ్యాపారంగా మార్చారని, విద్యను పూర్తిగా వ్యాపారంగా మారుస్తూ ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. అన్ని విద్యాసంస్థల్లో పేరెంట్స్ కమిటీలు వేయాలని, సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పినప్పటికి ఏ ఒక్క విద్యా సంస్థ కూడ పేరెంట్స్ కమిటీ వేయడం లేదన్నారు. పేరెంట్స్ కమిటీ ద్వారానే ఫీజుల నియంత్రణ జరగాలని చెప్పినప్పటికి ఎందుకు అమలు చేయడం లేదని, విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారని, నిద్రావస్థలో విద్యాశాఖ ఎందుకు ఉందని ప్రశ్నించారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని ప్రభుత్వ జీవో ఉన్నప్పటికి ఏ ఒక్కరూ అమలు చేయడం లేదన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేటు విద్యాసంస్థల ముందు ధర్నాకు వెనకాడబోమని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ఏరియా కమిటీ సభ్యులు పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు, సీపీఎం, సీఐటియూ నాయకులు శాంత కుమార్, శ్రీధర్, లకాన్, చక్రధర్‌సింగ్, ఎంజీవిఎస్ ప్రసాద్ తదితరులున్నారు.

## రక్తదానం చేయండి ఒకరికి జీవితాన్ని ఇవ్వండి

**-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్**

**గజ్వేల్, జూన్ 14 (ప్రభాతవార్త):** రక్తదానం చేసి మరొకరికి జీవితాన్ని ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేస్తే వేరొకరికి పునర్జన్మ ఇచ్చినట్లు అవుతుందన్నారు. అనంతరం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాయి కిరణ్ మాట్లాడుతూ మన ఆసుపత్రిలో రక్త నిల్వ కేంద్రం ఏర్పాటు చేయబడిందని, ఎవరికైనా రక్తం అవసరముంటే సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో లెప్రసీ అండ్ ఎయిడ్స్ కంట్రోల్ అధికారి డాక్టర్ శ్రీదేవి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, నవీన్, జిల్లా మాస్ మీడియా అధికారి డాక్టర్ ప్రణయ్‌రాజ్, డాక్టర్ బల్‌బేరుసింగ్, డాక్టర్ శ్రీనివాస్, కె.రవీందర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ డాన్యూల్, డాక్టర్ భవాని, సాగర్, శివ, కిషోర్, దేవేందర్, రాజు, మెహరాజ్, భాను, రాము, శాంతికుమారి, అరుణ, దేవసానివాసుదేవ్, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

### సర్వే త్వరగా పూర్తి చేయాలి : ఎంపిడివో దామోదర్

**చిన్నశంకరంపేట, జూన్ 14, ప్రభాతవార్త:** మిషన్ భగీరథ ఇంటింటి సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో దామోదర్ తెలిపారు. శుక్రవారం నాడు మండల పరిధి ధర్పల్లిలో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు ఇంటింటికి అందుతుందా.. లోపాలు, ఇబ్బందులు ఉన్నాయా, నల్లాల కనెక్షన్లు లెక్క పక్కాగా ఉందా ఇటువంటి అంశాలపై ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సాయిబాబ, ఫిల్డ్ అసిస్టెంట్ తాళ్ల లక్ష్మణ్ గౌడ్‌లు ఉన్నారు.

## పిల్లలను పాఠశాలలకు పంపాలి

**ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య**

**చిన్నశంకరంపేట, జూన్ 14,ప్రభాతవార్త:** పిల్లలను తప్పకుండా పాఠశాలలకు పంపించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వారి తల్లితండ్రుల సమక్షంలో ఉపాధ్యా యులు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. చందంపేట ప్రాథమిక పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి, రామచంద్రారెడ్డి, చిన్నశంకరంపేటలో ప్రాథమికపాఠశాలలో, సత్యనారాయణ, అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

**చిన్నశంకరంపేట, జూన్ 14,ప్రభాతవార్త:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నులిపురుగుల నివారణ మందులను పంపిణి చేయనున్నట్లు మండల వైద్యాధికారి సాయిసింధూ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ నులిపురుగు నివారణ మందులను మండలంలోని అంగన్‌వాడి, ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలకు నేటినుండి ఈ మందులను అందచేయనున్నట్లు తెలిపారు. 1-19 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి నులిపురుగుల మందులను తప్పనిసరిగా వేసుకోవాలని, ఈ నెల 20వ తేదిన ప్రతి ఒక్క విద్యార్థులు పాఠశాల, కళాశాలకు హజరై ఈ మందులను వేసుకోవాలని కోరారు. విద్యార్థులకు 27వ తేదిన మళ్లి వారికి అందించనున్నట్లు తెలిపారు.

### ఆయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన

**సిర్గాపూర్, జూన్ 14, ప్రభాతవార్త:** ఆయిల్ ఫాం పంటలను రైతులు సాగు చేసుకుంటే ఆర్థికంగా స్థిరపడతారని గోద్రెజ్ ఏరియా మేనేజర్ వెంకటేశ్వర్లు, కడపల్ ఏఈఓ భార్గవచారిలు అన్నారు. శుక్రవారం గ్రామంలో రైతులతో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆయిల్ ఫాం పంట ఏడాదిలోని అన్ని మాసాల్లో సాగు చేసుకోవచ్చన్నారు. ఎకరాకు 1 లక్ష రూపాయల వరకు నికర ఆధాయం సమకూర్చుకోవచ్చన్నారు. రైతులు ఆయిల్ ఫాం పంట రాయితీల వివరాలను వివరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు రాఘవరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అల్లాదుర్గం, జూన్ 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి ఈ నెల 15న విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ చక్రగిరి శివాజీ తెలిపారు. రాంపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని అప్పాజీపల్లి, సీతానగర్, నీలకంఠపల్లి, రాంపూర్, కాయిదంపల్లి గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా కాదన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ సమస్యల కారణంగా మరమ్మత్తు చేస్తున్నట్లు, వినియోగదారులు విద్యుత్ అధికారులకు తమ వంతు సహకరించాలని ఏఈ చక్రగిరి శివాజీ సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి**

**పటాన్‌చెరు, జూన్ 14,ప్రభాతవార్త:** ప్రభుత్వ విద్యా సంస్థల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత కేసీఆర్ ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆదే విదానాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సుప్రజా వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీలు మంజుల, శ్రీశైలం యాదవ్, మాధవి, నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, మండల విద్యాధికారి పి పి రాథోడ్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచి చిన్న రాములు, మాజీ ఉప సర్పంచి విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఇటుక బట్టీలలో రెవెన్యూ అధికారుల తనిఖీలు

**పటాన్‌చెరు, జూన్ 14,ప్రభాతవార్త:** జిన్నారం మండలం కాజిపల్లి గ్రామ పరిధిలోని ఇటుక బట్టీలను శుక్రవారం మండల తహసీల్దార్ బిక్షపతి ఆదేశానుసారం ఆర్ఐ జయప్రకాష్ నారాయణ తనికీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటుక బట్టీలలో బాల కార్మికులతో పనులు చేయించిన... అక్రమంగా మట్టిని తరలించిన ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా నడుచుకున్న కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.



ఎంపిపి పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## చిన్నారులకు అక్షరాభ్యాసం

**కొండపాక, జూన్ 14, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి అధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని సరస్వతి విగ్రహం ముందు పూజలు నిర్వహించి చిన్నారుల చేత అక్షరాలు దిద్దించి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల హెచ్ఎం సత్తయ్య, పిఎన్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ పొల్కంపల్లి నరేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శంకర్, రామ చంద్రం, పద్మ, శ్రీచరణ, గ్రామస్తులు ఉప్పల పాండు, నరేష్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎనిమిది మంది విద్యార్థుల ఎంపిక



ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు

**వెల్దుర్తి, జూన్ 14 ప్రభాతవార్త:** ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఎనిమిది మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించాలని మండల విద్యాధికారి యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్యలు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం రూ. 12 వేల చొప్పున 5 సంవత్సరాల వరకు మొత్తం 60 వేల రూపాయలు రావడం జరుగుతుందన్నారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే ఈ పరీక్షకు అర్హులని అన్నారు. ఇలాంటి ప్రతిష్టాత్మకమైన స్కాలర్‌షిప్‌కు విద్యార్థులు శ్రీఅక్షయ, శ్రీకీర్తన, శ్రీలేఖ, అశ్విత, మేఘన, దినేష్, ఈశ్వర్, రిశ్వంత్‌లు ఎంపికయ్యారని తెలిపారు. ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయుల బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు అభినందించారు.

### కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటా : ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, జూన్ 14,ప్రభాతవార్త:** కార్యకర్తల కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. జిన్నారం మండల పరిధిలోని మంగంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సినియర్ కార్యకర్త యేగుల మహిపాల్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో పార్టీ తరుపున మంజూరైన రెండు లక్షల ప్రమాద భీమా చెక్కును బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, సీనియర్ నాయకులు వెంకటేష్‌గౌడ్, నగేష్ యాదవ్, నరేందర్, పార్టీ మండల అధ్యక్షులు రాజేష్ పాల్గొన్నారు.

## ఉజ్జంపాడ్‌లో వృధాగా తాగునీరు

**సిర్గాపూర్, జూన్ 14, ప్రభాతవార్త:**

మండలంలోని ఉజ్జంపాడ్‌లోని హనుమాన్ మందిరం ముందు ఏర్పాటు చేసి సింగిల్ ఫేజ్ మోటారు నుంచి తాగు నీరు వృధాగా పారుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. నీటిని ఆదా చేయాలని పదే పదే చెప్పే అధికారులు, పాలకులు నిత్యం తాగు నీరు వృధాగా పారుతున్నా తమకేం పట్టనట్లుగా వ్యవహించడం పట్ల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. బోరు నుంచి నీటిని తోడుకున్నాక (బిందెలు నింపుకున్నాక) మోటారును నిలిపివేయకపోవడంతో నీరు నిత్యం వృధాగా పారుతున్నాయని, ఫలితంగా ఆ ప్రాంతం బురదమయంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోరును బంద్ చేయకపోవడంతో విద్యుత్ బిల్లులు అధికంగా రావడంతో పాటు నీరు వృధా అవుతోందని పంచాయితీ కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి కొందరు ఉద్దేశపూర్వకంగానే నీరు వృధాగా పారేలా చేస్తున్నారని పంచాయితీ కార్యదర్శి ఆరోపిస్తున్నారు.



ఉజ్జంపాడ్‌లో తాగు నీరు వృధాగా పారుతున్న దృశ్యం

## విద్యా సదస్సును విజయవంతం చేయండి

**-టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్**

**రాయపోల్ జూన్ 14 ప్రభాతవార్త :** టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో జరిగే విద్యా సదస్సును విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాయపోల్‌లో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 16వ తేదీన గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో టీపిటీఎఫ్ అధికార మాసపత్రిక, ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ప్రకాష్‌రావు ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించే విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యా అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుంచు నరేందర్, జిల్లా కార్యదర్శి విద్యాసాగర్, రాయపోల్ మండల ప్రధాన కార్యదర్శి కనకరాజు టి.పి.టి.ఎఫ్ సీనియర్ నాయకులు రాములుగౌడ్, నరసింహులుగౌడ్, మెట్టయ్య, సుగుణాకర్‌రెడ్డి, వరప్రసాద్. శ్రీనివాస్, యాదయ్య, రాజ్‌కుమార్, కనకయ్య, స్వామి, స్వరూప పాల్గొన్నారు

## టిపిటిఎఫ్ విద్యా సదస్సును జయప్రదం చేయండి



టిపిటిఎఫ్ విద్యా సదస్సు కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, జూన్ 14 (ప్రభాతవార్త):** టిపిటిఎఫ్ గజ్వేల్‌జోన్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా సదస్సును విజయవంతం చేయాలని జగదేవ్‌పూర్ మండల అధ్యక్షుడు నేతి శంకర్ అన్నారు. శుక్రవారం మండల వనరుల కేంద్రంలో టిపిటిఎఫ్ విద్యా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో విద్యా సదస్సును టిపిటిఎఫ్ అధికార మాసపత్రిక ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ప్రకాష్‌రావు ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహిస్తున్నందున ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, మేధావులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సత్తయ్య, నాయకులు జలంధర్‌రెడ్డి, అంకం వెంకటేశ్వర్లు, సోమాచారి, భాస్కర్, శోభారాణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల పునః ప్రారంభం

**జగదేవ్‌పూర్, జూన్ 14 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అలిరాజపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కరోనా సమయంలో విద్యార్థులు ఎవరూ పాఠశాలకు రాకపోవడంతో పాఠశాలను మూసివేయడం జరిగిందని మండల విద్యాధికారి ఉదయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం పాఠశాలను శుక్రవారం గ్రామ నాయకులతో కలిసి మండల విద్యాధికారి ఉదయభాస్కర్‌రెడ్డి పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, గ్రామంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మాధవరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సైదులు, గ్రామ తాజా మాజీ సర్పంచ్ మొగిలి లక్ష్మి చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, సిఆర్‌పి దయానంద్, ఐఈఆర్‌పి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న**

**హుస్నాబాద్, జూన్ 14, ప్రభాతవార్త :** పరిసరాల శుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. శుక్రవారం పట్టణంలోని 5.16వ వార్డుల్లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో వర్షాకాలం సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో ప్రజలు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఒక వేళ నీరు నిల్వ ఉంటే అందులో ఆయిల్ బాల్స్ స్ప్రేతో పాటు బ్లీచింగ్‌ఫౌడర్ లాంటివి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్‌తో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ...**

హుస్నాబాద్ పట్టణానికి చెందిన 47 మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కులను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న కౌన్సిలర్లతో కలసి పంపిణీ చేశారు.

**విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ...**

హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం పాఠ్యపుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ మండలంలో పిఎమ్ఎస్‌హెచ్ఆర్ఐ పథకానికి ఎన్నికైందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు వేముల మంజూల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్యతో పాటు అధ్యాపక బృధం పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**హుస్నాబాద్, జూన్ 14,ప్రభాతవార్త :** మండలంలోని పోతారం(ఎస్) గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెసరు శ్రీనివాస్ తల్లి ఎల్లవ్వ అనారోగ్యంతో పాటు అక్కన్నపేట మండలం పంతుల్‌తండాకు చెందిన కరంటోతు కవిత, స్వరూపలు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా విషయం తెలుసుకున్న హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళి అర్పించారు. అనంతరం వారి మృతులకుగల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో జడ్పివైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి, హుస్నాబాద్ ఎంపిపి లకావత్ మానససుభాష్, అక్కన్నపేట జడ్పిటిసి భూక్య మంగశ్రీనివాస్, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## రక్తదానం చాల గొప్పదానం

**సిద్దిపేట అర్బన్, జూన్ 14, ప్రభాతవార్త:** సిద్దిపేట వాసవీ వనిత క్లబ్ అధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ అసుపత్రిలో రక్తనిధి కేంద్రంలో రక్తదాతాలనుంచి రక్తం సేకరించారు. గండే శ్రీనివాస్, యముషని శ్రీనివాస్ తదితరులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కోశాధికారి పుల్లూరు శ్రీనివాస్ మాట్లాడుతూ 18 ఏళ్లనిండి అరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ నాయకులు మర్యాల వాణి, డాక్టర్ స్వాతి, కనుక చంద్రం, రమేష్, అంజనే యులు, ఇమ్రాన్, ప్రణీత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### లూజు విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు : ఎడిఎ

కొండపాక, జూన్ 14, ప్రభాతవార్త : కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను శుక్రవారం గజ్వేల్ డివిజన్ ఎడిఎ బాబు నాయక్ అధ్వర్యంలో టాస్కఫోర్స్ పోలీస్ టీంతో కలసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీలర్ల దగ్గర ఉన్న స్టాక్ రిజిస్టర్‌లను, బిల్ బుక్స్, అమ్మకాల రిజిస్టర్‌లను రైతుల వారిగా పరిశీలించారు. లూజు విత్తనాలు అమ్మిన, డేటు దాటిపోయిన విత్తనాలు అమ్మిన, ప్రభుత్వం నిర్ణహించిన ధరల కంటె ఎక్కుల ధరలకు అమ్మిన చట్ట పరమైన చర్యలు తప్పవని అయన డీలర్లను హెచ్చిరించారు. అయన వెంట మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని, టాస్కఫోర్స్ సిబ్బంది సురేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోబోల్తా.. నలుగురికి గాయాలు

**కొండపాక, జూన్ 14, ప్రభాతవార్త :** ఆటో బోల్తాపడి నలుగురికి గాయాలైన సంఘటన కుకునూరుపల్లి మండల పరిధిలోని కోనాయిపల్లి శివారులో ములమలుపు వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాలు. అంగన్‌వాడి టీచర్లు జగదీశ్వరీ, మంజుల, శ్రీదేవి ముగ్గురు కలిసి కోనాయిపల్లిలో అంగన్‌వాడికి సంబంధించిన పని ముగించుకొని తిరిగి అటోలో కుకునూరుపల్లికి వెళ్తున్న క్రమంలో అటో ములమలుపు వద్ద అదుపు తప్పి రోడ్డు కిందకు పల్టిలు కొట్టి బోల్తా పడింది. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ వారిని సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో జగదీశ్వరీకి, శ్రీదేవికి తీవ్ర గాయాలు కాగా మరో అంగన్‌వాడి టీచర్ మంజుల, ఆటో డ్రైవర్ యాదయ్యకు స్వల్పగాయాలైనట్లు 108 సిబ్బంది మహెష్, మల్లేష్‌లు తెలిపారు. గాయపడ్డ వారిలో మంజుల మాత్‌పల్లి అంగన్‌వాడి టీచర్, శ్రీదేవి బొబ్బాయిపల్లి అంగన్‌వాడి టీచర్, జగదీశ్వరీ కోనాయిపల్లి అంగన్‌వాడి టీచర్ అని తెలిపారు.


వ్యవసాయ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## రైతులకు వ్యవసాయాధికారులు అందుబాటులో ఉండాలి : ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** ఖరీఫ్‌సాగుకు సంబంధించి రైతులకు వ్యవసాయాధికారులు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సూచించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల వ్యవసాయాధికారులతో సమావేశం అయ్యారు. రైతులకు అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాలు గురంచి ఆయన అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు భిక్షపతి, మండాల వ్యవసాయ అధికారులు ప్రవీణ్, నవీన్‌కుమార్, వెంకటేష్, లావణ్య, వినోద్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే


ఫొటోగ్రాఫర్‌లకు ధరల పట్టిక చిత్రపటాన్ని అందచేస్తున్న ఎమ్మెల్యే

**రామచంద్రాపురం, జూన్ 14, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని బాలాజీ గార్డెన్స్‌లో ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన ఐడికార్డులు, నూతన ధరల పట్టికను ఫొటోగ్రాఫర్లకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఫొటోగ్రాఫర్ల ప్రాధాన్యత ఇస్తున్నామని గుర్తు చేశారు. కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, అసోసియేషన్ ప్రతినిధులు, ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

### మిషన్ భగీరథ కుళాయిలను పరిశీలించిన పంచాయతి కార్యదర్శి

**చౌటకూర్, జూన్ 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ మంచి నీటి కుళాయిలను పంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. మిషన్ భగీరథ నీరు ఇంటింటికి అందుతున్నాయా లేదా అని కార్యదర్శి పరిశీలించారు. ఇండ్లలోకి మంచీనీరు సరఫరా కాకపోతే నీటి సరఫరాకు కనెక్షన్‌ను తీసుకోవాలని గ్రామస్థులకు సూచించారు. ఎవరి పరిసరాలను వారు పరిశుభ్రంగా ఉంచుకునేలా చొరవ తీసుకోవాలని, పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం ఉంటుందని చెప్పారు.

## బిడెకన్నెలో సామూహిక అక్షరాభ్యాసం


బిడెకన్నెలో సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంపిడిఓ సుధాకర్

**ఝరాసంగం, జూన్ 14, ప్రభాతవార్త:** మండలంలోని బిడెకన్న గ్రామంలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని పురష్కరించుకుని పాఠశాలకు హాజరైన చిన్నారులతో అధికారులు, ఉపాధ్యాయులు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సుధాకర్, సూపరిండెంట్ విఠోభ, విజిటెడ్ పంచాయితీ కార్యదర్శి శివశంకర్, ప్రధానోపాధ్యాయులు వసంత్, ఉపాధ్యాయులు యాదుల్లా, సుజాత, రాజేశ్వరి, జ్యోతి, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

**కడపల్‌లో...**


కడపల్‌లో సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం

**సిర్గాపూర్, జూన్ 14, ప్రభాతవార్త:** మండలంలోని కడపల్ ఎంపిపిఎస్‌లో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ఏర్పాటు చేసిన అక్షర స్వరూపిణి సరస్వతి మాత చిత్రపటానికి జిహెచ్‌ఎం వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు భూమయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులతో అక్షరాలు దిద్దించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

**అంగన్‌వాడీ కేంద్రంలో...**

**పెద్దశంకరంపేట, జూన్ 14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని 9వ అంగన్‌వాడీ సెంటర్‌లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని మండల పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 3 సంవత్సరాల పైబడిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు సరళ, సరూప, చిన్నారుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం దృశ్యం

# చౌటకూరులో అర్ధరాత్రి దొంగల బీభత్సం

**-4 ఇళ్లల్లో చోరీకి గురైంది రూ. 10 లక్షలు**

**-ఇండ్లను పరిశీలించిన పోలీసులు**


దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు

**చౌటకూరు, జూన్ 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గురువారం అర్ధరాత్రి తాళాలు వేసి ఉన్న 4 ఇండ్లను గుర్తు తెలియని దొంగలు అందినకాడికి దోచుకున్నారు. గ్రామంలోని శంకరయ్య ఇంట్లో 1 లక్ష 80 వేల రూపాయల నగదు, 2 తులాల బంగారం, యశోద ఇంట్లో 2 లక్షల నగదు, రెండున్నర తులాల బంగారం, రాదయ్య ఇంట్లో 2 లక్షల 30వేల నగదు, 3 తులాల బంగారాన్ని దొంగలు దోచుకుని పరారయ్యారు. రాత్రి దొంతనాలు జరిగాయని తెలుసుకున్న పోలీసులు ఉదయం పోలీసులు క్లూస్ టీంతో సంఘటన జరిగిన ఇండ్లలో ఆధారాలు సేకరించారు.

**పోలీసుల నిఘా లోపంతోనే దొంగతనాలా...**

నాందేడ్ అకోలా 161వ జాతీయ రహదారి పక్కన గల గ్రామాలనే దొంగలు లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తరుచూ జరగుతున్న దొంగతనాలను పరిశీలిస్తే అవగతం అవుతోంది. హైవేపై పోలీసుల తనీఖీలు, నిఘా లేకపోవడంతోనే తరుచూ దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయని గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జోగిపేట పోలీసు సర్కిల్ పరధిలో దొంగలు పోలీసులకు సవాల్ విసురుతున్నట్లుగా దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయి. తాళాలు వేసిన ఇండ్లనే దొంగలు లక్ష్యంగా చేసుకుని యదేశ్చగా దోపిడీలు చేస్తున్నారు. మొన్నటికి మొన్న అందోల్ మండలం ఎర్రారం గ్రామంలో జరిగిన చోరీని ప్రజలు మరచిపోకముందే చౌటకూరులో ఏకంగా 4 ఇండ్లలో 10లక్షల వరకు సొత్తును దోచుకెళ్లడంతో ప్రజలు భయాందోనలు వ్యక్తం చేస్తున్నారు. నెల రోజుల వ్యవధితోనే రెండు మార్లు ఒకేలా దొంగతనాలు జరగడంతో ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

**ఆచూకి కనిపెట్టడంలో పోలీసుల విఫలం...**

దొంగతనాలు జరిగిన సంఘటనలో నిందితులను గుర్తించడంతో పోలీసులు విఫలమవుతున్నారన్న ఆరోపణలు బలంగా వినవస్తున్నాయి. ఇటీవల ఎర్రారంలో జరిగిన చోరీలో పోలీసులు క్లూస్ టీంతో తనిఖీలు చేసినా నేటికీ దొంగల ఆచూకీని పోలీసులు కనిపెట్టలేదని ప్రజలు గుర్తు చేస్తున్నారు. చోరీ జరిగిన సంఘనలో దొంగలను గుర్తించి కఠినంగా శిక్షిస్తే దొంగతనాలు చేసేందుకు దుండగులు సాహసించరని, అందుకు పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


మురళి మనోహర్ జోషికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న అద్దెల్లి రవీందర్

## మురళీ మనోహర్ జోషిని కలిసిన అద్దెల్లి రవీందర్

**అమీన్‌పూర్, జూన్ 14 ప్రభాతవార్త:** బీజేపీ జాతీయ అగ్ర నాయకులను కలుస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్దెల్లి రవీందర్. బీజేపీ మాజీ జాతీయ అధ్యక్షులు, మాజీ కేంద్ర మంత్రి, ఏక్తా యాత్ర నిర్వహించిన మురళి మనోహర్ జోషిని శుక్రవారం న్యూఢిల్లీలోని తన నివాసంలో కలిసి అభినందనలు తెలిపి ఆశీర్వాదం తీసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్దెల్లి రవీందర్. ఈ కార్యక్రమంలో రవన్న యువసేన నాయకులు సాయిరెడ్డి, శంకర్, ప్రసాద్, రాంరెడ్డి, అద్దెల్లి మహేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలి: ఎమ్మెల్యే


పిల్లలకు అక్షరాభ్యసం చేయిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**కంగ్టి, జూన్ 14 ప్రభాతవార్త:** తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కవడగామ్, రాజారాం తండాల్లో బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యసం కార్యక్రమం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారే కలెక్టర్లు, ఎస్పీలు, డాక్టర్లు, ఇంజనీర్లు తదితర హోదాల్లో ఉన్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కాగా హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంగీత వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ కోట లలిత ఆంజనేయులు, ఎంఈఒ శంకర్, డీఎల్‌పీఒ సంజీవ్‌రావు, తహశీల్దార్ విష్ణుసాగర్, ఎంపీడీఓ సత్తయ్య, ఐకేపీ ఏపీఎం ధన్‌రాజ్, మాజీ ఎంపీపీ దామ నాగన్న, మాజీ సర్పంచ్ తనయులు ఏసప్ప, రాజారాంతండా మాజీ సర్పంచ్ పల్లవి పరశురాం రాథోడ్, మాజీ సర్పంచ్ ఖీరునాయక్, మాజీ ఎంపీటీసీ శాలిబాయి, గంగారాం, రాంకిషన్, జీవన్,, లక్ష్మన్, రవీందర్, రాజారాంతం డా పంచాయతీ కార్యదర్శి రాథోడ్ రాజు, తుర్కవడగామ్ పంచాయతీ కార్యదర్శి దేవయ్య, ప్రధానోపాధ్యాయులు పి.కిషన్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ

**వెల్దుర్తి, జూన్ 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నెల్లూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. అలాగే పాఠశాల పరిసరాలను పరిశీలించి, ఉపాధ్యాయులతో బడిబాట కార్యక్రమం గురించి చర్చించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట నిధులు విడుదల చేయడం జరిగిందని, ఇందులో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో యాదగిరి, ఇంచార్జి ఎంపీడీవో విఘ్నేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, నాయకులు నరసింహారెడ్డి, మల్లేశం, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల సమస్యలు పరిష్కరించండి

**అమీన్‌పూర్, జూన్14 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేట గ్రామ పంచాయితీ పరిధిలోని దుర్గానగర్, శ్రీరామ్‌నగర్ కాలనీ, పలు కాలనీల అపార్ట్‌మెంట్ వాసులు మంచినీటి, మౌలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ అమీన్‌పూర్ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కాలనీ వాసులతో కలిసి ఎంపీడీవో శ్రీరామ్‌కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఈర్ల రాజు మాట్లాడుతూ కిష్టారెడ్డిపేట కాలనీలలోని మంచినీటి, మౌలిక సమస్యలను ఎంపీడీవో శ్రీరామ్, ఎంపీవో రాజ్‌కుమార్, పంచాయతీ సెక్రటరీ బలరాంకి వివరించి సాధ్యమైనంత త్వరగా కాలనీలోని మంచినీటి, డ్రైనేజీ వివిధ సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవోకి వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. కాలనీలోని సమస్యలపై ఎంపీడీవో సానుకూలంగా స్పందించారని ఆయన చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్, బీజేపీ అంజిరెడ్డి, నాయకులు, ఆయా కాలనీల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.


ఎంపీడీవో శ్రీరామ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఈర్ల రాజు తదితరులు


విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్

## సామూహిక అక్షరాభ్యాసాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**అమీన్‌పూర్, జూన్ 14 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తుమ్మల పాండురంగారెడ్డి నగదు బహుమతులు అందజేశారు. నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఆధునిక వసతులతో కూడిన మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. అనంతరం కృష్ణ బృందావన్ కాలనీలో నూతనంగా నిర్మించిన జలమండలి వాటర్ ట్యాంక్‌ను పరిశీలించారు. త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, జల మండలి జీఎం నారాయణ, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లాపూర్‌లో సామూహిక అక్షరాభ్యాసం


ముస్లాపూర్‌లో సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న హెచ్‌ఎం

**అల్లాదుర్గం, జూన్ 14, ప్రభాతవార్త:** మండలంలోని ముస్లాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మేరీజోన్స్ పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాం చేయించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పలక,బలపాలు, పెన్సిళ్లు,పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గార్లపల్లి పోచమ్మ, ప్రవీణ, సుమలత, మాధవి, ఖజాబీ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన ఎమ్మెల్యే


విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, జూన్ 14, ప్రభాతవార్త:** పట్టణంలోని యుపిఎస్ పాఠశాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అక్షర స్వరూపిణి సరస్వతి మాత చిత్రపటానికి పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేరిన విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ వంకర్ సేట్, మాజీ ఎంపిటిసి సభ్యులు పండరిరెడ్డి, ముంతాజ్, మండల మైనార్టీ అధ్యక్షులు తాహెర్, నాయకులు శంకర్ ముదిరాజ్, కౌన్సిలర్లు మజీద్, సాయిలు, సంగమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్ తైబజార్‌కు రూ. 1లక్ష 51వేలు

**సిర్గాపూర్, జూన్ 14, ప్రభాతవార్త:** మండలకేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం తై బజార్ వేలం నిర్వహించారు. మండల పంచాయితీ అధికారి బ్రహ్మయ్య పర్యవేక్షణలో నిర్వహించిన వేలం పాటలో ప్రజలు పాల్గొని వేలం పాడగా గ్రామానికి చెందిన హనుమకొండ విఠల్ 1లక్ష 51వేల 5వందల రూపాయలకు తైబజార్‌ను దక్కించుకున్నారు. 224-25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రతి ఆదివారం గ్రామంలో నిర్వహించే సంతలో అంగడిల పన్నులను తైబజార్‌ను దక్కించుకున్న విఠల్ పన్నులను వసూలు చేసుకుంటాడని పంచాయితీ కార్యదర్శి నవీన్‌రెడ్డి ఎర్కొన్నారు.


సిర్గాపూర్‌లో తైబజార్ వేలంను నిర్వహిస్తున్న దృశ్యం


ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శరెడ్డి

## అండర్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలి

**కార్పొరేటర్ సింధూఆదర్శరెడ్డి**

**రాంచంద్రాపురం, జూన్ 14, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియాలో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని కార్పొరేటర్ సింధూఆదర్శరెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియాను జలమండలి అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి కొత్త పైప్‌లైన్ ఏర్పాటు అవసరం అని, అందుకు ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు డిజిఎం శివకృష్ణ, ఏఈ జనార్ధన్, బిఆర్ఎస్ నాయకులు కృష్ణగౌడ్, జైపాల్, జాకీర్, శ్రీనివాస్ ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్**


మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, జూన్ 14, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ బాలవిహార్ పార్కు పక్కలోగల 8వ బ్లాక్‌లో కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్‌ఎంసి అధికారులతో కలిసి శుక్రవారం మొక్కలు నాటారు. 8వ బ్లాక్‌లో చుట్టుపక్కలవాళ్లు ఖాళీ స్థలంలో చెత్తను వేస్తూ పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నారని ఇటీవల నిర్వహించిన బస్తీ దర్శన్‌లో ప్రజలు కార్పొరేటర్ దృష్టికి తేగా ఆమె శుక్రవారం అధికారులతో కలిసి కాలనీని పరిశీలించి చెత్తను, చెత్త వేయడంతో కలిగే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించి మొక్కలు నాటారు. చెత్తను రోడ్డుపై వేయడంతో అపరిశుభ్రంగా పరిసరాలు మారిపోతాయని, ఫలితంగా ఆరోగ్యాలు దెబ్బతింటాయన్నారు. ఇళ్ల ముందుకు వచ్చు ఆటోల్లో చెత్తను వేయాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, శానిటేషన్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, నాయకులు మహేందర్‌రెడ్డి, సిఏ మల్లేష్, ఎర్రమల్లి, విజయలక్ష్మి, మల్లికార్జున్, సుమన్, సాగర్, శ్రీను, చంద్రకళ తదితరులు ఉన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాలను పరిశీలించిన ఎడిఎ

**పుల్కల్, జూన్ 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఫర్టిలైజర్ దుకాణాలను వ్యవసాయ సహాయ సంచాలకులు అరుణ మండల వ్యవసాయాధికారి సారికతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని డీలర్‌కు హెచ్చరించారు. దుకాణాల్లో స్టాక్ వివరాలను ఎప్పిటికప్పుడు బోర్డుపై నమోదు చేస్తూ ఉండాలని, దుకాణంలో రైతు కొనుగోలుచేసిన ప్రతిదానికి రశీదులను అందచేయాలని, వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుచేసి ప్రభుత్వానికి వివరాలను పంపాలని సూచించారు. ఎరువులు, విత్తనాల కొరత లేదని రైతులకు అరుణ సూచించారు.

## శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానం

**సంగారెడ్డి, జూన్ 14, ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూనియన్ పబ్లికన సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూలకు రెసిడెన్షియల్ విధానంలో శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి యం ఫిరంగి తెలిపారు. ధరఖాస్తులు చేసుకునే వారు ఎస్సీ, ఎస్టీ, బిసి అభ్యర్థులై ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ధరఖాస్తు దారులు కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షల లోపు ఉండాలని, ఈ నెల 30వ తారీఖు లోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని ఫిరంగి సూచించారు. పూర్తి వివరాలకు పని రోజులలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 6281766534ను సంప్రదించాలని ఫిరంగి వివరించారు.

## 22న అందోలు-జోగిపేట మున్సిపల్‌లో తైబజార్ వేలంపాట

**జోగిపేట, జూన్ 14, ప్రభాతవార్త:** ఈ నెల 22న అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో తైబజార్ వేలంపాట నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జులై 2024 నుంచి మార్చి 2025 వరకు దీని కాలపరిమితి అని ఆయన తెలిపారు. తైబజార్, మేకలసంత, కబేళాలకు నిర్వహించనున్న వేలంపాటలో పాల్గొనేవారు తైబజార్‌కు లక్ష రూపాయలు, మేకల సంతకు లక్ష రూపాయలు, కబేళాకు పదివేలు ధరావత్తుగా నిర్ణయించామని, ఈ మొత్తాన్ని డిపాజిట్ చేసి, ఈ నెల 20నాటికల్లా మున్సిపల్ కార్యాలయంలో అందచేయాలని ఆయన తెలిపారు. వేలంపాటలో సంతలను దక్కించుకున్నవారు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాల్సి ఉంటుందని కమీషనర్ తిరుపతి తెలిపారు.

## బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి : ఎంఇవో


డ్రాపు అవుట్ విద్యార్థులను పాఠశాలలో జాయిన్‌చేస్తున్న ఎంఇవో

**కొల్చారం, జూన్ 14ప్రభాతవార్త:** బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాధికారి నీలకంఠం అన్నారు. శుక్రవారం సంగాయిపేట గిరిజన తండాలో చదువు మధ్యలో మానేసిన పిల్లలను కొల్చారంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని, పిల్లలకు విద్యార్థి దశ ఎంతో కీలకమని, చదువులో రాణించి భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనర్సింలు, సంగాయిపేట తండా ప్రధానోపాధ్యాయురాలు శ్రావణి, సీఆర్పీ చౌరిగారి సాయికుమార్, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లి దండ్రులు, కస్తూర్బా గాంధీ పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బడిఈడు చిన్నారులందరూ బడిలో ఉండాలి : ఎంఇవో

**ఝరాసంగం, జూన్ 13, ప్రభాతవార్త:** బడిబయట ఉన్న ప్రతి బడిఈడు చిన్నారిని విధిగా పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన ఝరాసంగంలో మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎంఈఓ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మట్లాడుతూ ఉపాధ్యాయులు సమయ పాలన పాటించేలా చూడాలన్నారు. ప్రతి పాఠశాలకు పుస్తకాలు, యూనిఫాంలు పంపిణి చేయడం జరిగిందని, విద్యా ర్థుల పోషకులను పాఠశాలకు ఆహ్వానించి విద్యార్థులకు పుస్తకాలను అందించేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు దామోదర్, జీర్లపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నాగశ్వర్, ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.